క్లుప్తంగా

ఘనంగా గంగయ్య జయంతి


గంగయ్య చిత్రపటానికి నివాళులర్పించిన అధ్యాపకులు

మలికిపురం: రాజోలు మాజీ ఎమ్మెల్యే, విద్యాదాత ఎఫ్‌డీటీ ఎయిడెడ్ విద్యా సంస్థల పూర్వ కరెస్పాండంట్ దివంగత మంగెన గంగయ్య జయంతి మంగళవారం ఘనంగా జరిగింది. విద్యా సంస్థల ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత ఏఎఫ్డీటీ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు ఆయన సేవలను వివరించారు. చివరిగా ఎంవీఎస్ అండ్ జేఎస్ఆర్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ గంగయ్య వ్యక్తిత్వాన్ని కొనియాడారు. నేటి తరం విద్యార్థులు ఆయన నిజాయితీ, పాలనా దక్షతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి గెద్దం రాజ్యలక్ష్మి, జి.తులసీ భాస్కర్, డిగ్రీ ప్రిన్సిపాల్ ఎస్.ఆనంద మహని, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చిట్టాల సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్‌వీ రామరాజు, సుధాకర్ రాజు, కడిమి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాసరాజు, విద్యార్థి నాయకుడు పోలిశెట్టి గణేష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 127 మందికి ఉద్యోగాలు

మామిడికుదురు: స్థానిక దీప్తి డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏపీఎస్ఎస్‌డీసీ, వికాస సంయుక్తంగా ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాకు మొత్తం 227 మంది అభ్యర్థులు హాజరు కాగా 127 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పించారు. సెలక్ట్ అయిన అభ్యర్థులు బెంగళూరు, హైదరాబాద్, అమరావతిలో ఉద్యోగాల్లో చేరాల్సి ఉందని ఏపీఎస్ఎస్‌డీసీ డీఎస్‌డీఓ డి.హరిశేషు, వికాస మేనేజర్ జి.రమేష్ తెలిపారు. దీప్తి విద్యా సంస్థల అధినేత డీవీవీ సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగిన జాబ్‌మేళాలలో ప్రిన్సిపాల్ మోకా రంగారావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జె.దుర్గాసురేష్ పాల్గొన్నారు.

బోధిధర్మ అవార్డు స్వీకరణ


అవార్డు స్వీకరిస్తున్న కుంగ్‌ఫూ మాస్టర్ సత్తిబాబు

ఆలమూరు: మండలంలోని జొన్నాడకు చెందిన కుంగ్ ఫూ మాస్టర్ కె.సత్తిబాబు ప్రతిష్టాత్మక బోధిధర్మ అవార్డుకు ఎంపికయ్యారు. ఇటీవల విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో దక్షిణ భారతదేశంలో ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, తమిళనాడుకు చెందిన మార్షల్ ఆర్ట్స్ మాస్టర్స్ టీం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. సౌత్ జోన్‌లో ఉన్న వందలాది మంది కుంగ్ ఫూ మాస్టర్లలో కేవలం 40 మంది మాస్టర్లకు మాత్రమే ఈ అవార్డు దక్కింది. అందులో భాగంగా జొన్నాడ నుంచి వారియర్ మాంక్స్ కుంగ్‌ఫూ మాస్టర్ సత్తిబాబు మంగళవారం బోధిధర్మ అవార్డు స్వీకరించారు. మాస్టర్ మాట్లాడుతూ వారియర్ మాంక్స్ కుంగ్‌ఫూ ద్వారా రాబోయే రోజుల్లో మరింత మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తామన్నారు. ఈ అవార్డును తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని సత్తిబాబు తెలిపారు.

ప్లాస్టిక్‌ను ఉపయోగించవద్దు


ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాస్

అంబాజీపేట: ప్లాస్టిక్ పేపర్లు, కవర్ల వల్ల కాలుష్యానికి హాని కలిగించడమే కాకుండా క్యాన్సర్, అనారోగ్యానికి గురవుతామని, వాటికి పూర్తిగా స్వస్తి చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డిప్యూటీ ఎంపీడీఓ కె.శ్రీనివాస్ అన్నారు. అంబాజీపేట పీహెచ్‌సీలో వైద్యాధికారి కేఎన్ శ్రీనివాస్ అధ్యక్షతన ఆశా డే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ రీ సైక్లింగ్, ప్లాస్టిక్ పేపర్ వాడకం వలన రోగాలు వస్తున్నాయన్నారు. గ్రామంలో ఉన్న హోటల్స్, స్వీట్ స్టాల్స్, చాట్ బండ్లు, మాంస విక్రయదారులకు, కిరాణా, ఫ్యాన్సీ షాపుల యజమానులకు, వినియోగదారులకు ప్లాస్టిక్ వల్ల ప్రబలే రోగాలను వివరించారు. అంతకుముందు గ్రామంలో శానిటేషన్ చేపట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి చెప్పేలా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆలమూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం మృతి చెందినట్లు ఆలమూరు ఎస్సై జి.నరేష్ తెలిపారు. గత ఆగస్టు 11న రావులపాలెం మండలం రావులపాడు గ్రామానికి చెందిన కటకం మోహన్‌రావు (52) రాజమహేంద్రవరం నుంచి రావులపాడుకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆలమూరు మండలంలోని జొన్నాడ ఆంజనేయస్వామి గుడి వద్దకు వచ్చేసరికి ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మోహన్‌రావు గాయపడినట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన ఆయనను రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు చెప్పారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు ఆయన వివరించారు.


అంబాజీపేటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, నాయకులు


నగరంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేశ్వరీదేవి


మలికిపురంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కేఎస్ఎన్ రాజు తదితరులు


ఆలమూరులో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

ప్రజల గుండెల్లో కొలువైన వైఎస్సార్

- వాడవాడలా వర్ధంతి
- నివాళులర్పించిన జగ్గిరెడ్డి తదితరులు

రావులపాలెం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏకకాలంలో చేసి చూపి ప్రజల గుండెల్లో వైఎస్సార్ కొలువయ్యారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మాజీ సీఎం వైఎస్సార్ వర్ధంతిని జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించి వైఎస్సార్‌కు నివాళులర్పించారు. రావులపాలెం మండలం గోపాలపురం సెంటర్, రావులపాలెం పోలీస్‌స్టేషన్ సెంటర్, ఈతకోట సెంటర్లలో, స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు, ఆదర్శాలు మనకు మార్గదర్శకం కావాలన్నారు. వివిధ గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు బొక్కా కరుణాకరం, తమ్మన శ్రీను, రావులపాలెం ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, వార్డు సభ్యులు వెలగల సత్యనారాయణరెడ్డి, సఖినేటి వాకులరాజు, కొత్తపేట నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు కొవ్వూరి సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సీనియర్ నాయకుడు పీకే రావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మట్టపర్తి హరి, కొర్లపాటి కోటబాబు, ఎంఎం శెట్టి, వాసంశెట్టి పెదబాబు, కుసుమ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయులని మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి ప్రస్తుతించారు. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నగరం, మామిడికుదురు గ్రామాల్లోని విగ్రహాలకు పార్టీ శ్రేణులతో కలసి రాజేశ్వరీదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో పార్టీ నేతలు నీతిపూడి గణేష్‌బాబు, కొమ్ముల రాము, మొల్లేటి త్రిమూర్తులు, జక్కంపూడి వాసు, తోరం గౌతమ్, కడలి శ్రీనివాస్, తోరం భాస్కర్, కటకంశెట్టి ఆదిత్య తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


రావులపాలెం వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి


పి.గన్నవరం సీహెచ్‌సీలో బాలింతలకు పాలు, పండ్లు పంపిణీ చేస్తున్న కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు


పొదలాడ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


కొత్తపేటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డేవిడ్‌రాజు, ఎంపీపీ గంగాధరరావు


గుడిమూలలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చిన రాజా


ఖతార్‌లోని దోహాలో వర్కర్లకు ఆహారపొట్లాలు పంపిణీ చేస్తున్న ఎన్నారైలు


ముక్తేశ్వరం సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మలికిపురం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మాజీ సీఎం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. అలాగే మలికిపురం కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు సూచనతో మహానేతకు శ్రద్ధాంజలి ఘటించారు. సఖినేటిపల్లి మండలం పార్టీ అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రుద్రరాజు చిన్నరాజా, పార్టీ సీనియర్ నాయకుడు కేఎస్ఎన్ రాజు, జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకుడు పాటి శివకుమార్, మలికిపురం సర్పంచ్ గెడ్డం రాజ్యలక్ష్మి, రాష్ట్ర జిల్లా, నియోజకవర్గం ప్రతినిధులు తెన్నేటి కిషోర్, మోకా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట: దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతి పురస్కరించుకుని కొత్తపేట బస్టాండ్ సెంటర్లో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు డేవిడ్‌రాజు, ఎంపీపీ గంగాధరరావు, పార్టీ సీనియర్ నాయకుడు ముసునూరి వెంకటేశ్వరరావు తదితరులు రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ శాఖల అధ్యక్షులు సలాది బ్రహ్మాజీ, గొల్లపల్లి శ్రీనివాసరావు, తులా సూర్యనారాయణ, కాకర సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు ఆయా గ్రామ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆలమూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పిలుపు మేరకు పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో చొప్పెల్లలో ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలు గ్రామాల్లోని వర్ధంతి కార్యక్రమాల్లో రావాడ సత్తిబాబు, సర్పంచ్ నేలపూడి లావణ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, ఉండ్రాసపు సుందరం విజయం, కట్టా శ్రీనివాస్, నాంధ్ర నాగమోహనరెడ్డి, ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణరెడ్డి, తోట కొండయ్య, కల్లి శ్రీనివాస్, సర్పంచ్ గుణ్ణం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: పేదల సంక్షేమంతో పాటు ఉమ్మడి ఏపీని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ సీఎం దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అక్విడెక్టు పార్కులో కోర్డినేటర్ గన్నవరపు ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు యన్నాబత్తుల ఆనంద్, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, మందపాటి కిరణ్‌కుమార్ మాట్లాడారు. అనంతరం ఆనంద్ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ గన్నవరపు స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అడ్డగళ్ల వెంకట సాయిరామ్, దొమ్మేటి వెంకటశివరామన్, నక్కా వెంకటేశ్వరరావు, మెల్లం మహాలక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లి: గుడిమూల, కేశవదాసుపాలెం, అప్పనరామునిలంక తదితర మండల గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన పాలనను కొనియాడారు. కార్యక్రమాల్లో కోన ప్రభాకర్ రావు, యెనుముల చిట్టిబాబు, కొల్లాబత్తుల చిట్టిబాబు, ఇందుకూరి సుబ్బరాజు, దివ్వి చిట్టిబాబు, నల్లి మధు, దొంగ నాగ సత్యనారాయణ, బీర బాబులు, బెల్లంకొండ సూరిబాబు, దూది త్రినాథ్ పాల్గొన్నారు.

ఖతార్‌లో..

ఖతార్ వైఎస్సార్ సీపీ కన్వీనర్, రామేశ్వరానికి చెందిన ఎన్నారై దొండపాటి శశికిరణ్ ఆధ్వర్యంలో దోహాలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. అభిమానులు, కమిటీ ప్రతినిధులు వైఎస్సార్‌కు నివాళులర్పించారు. వర్కర్లకు ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.

అయినవిల్లి: మండలంలోని ముక్తేశ్వరం సెంటర్‌లో మాజీ సీఎం వైఎస్సార్ వర్ధంతిని మండల శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిపారు. ముక్తేశ్వరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చేట్ల రామారావు, గన్నవరపు సాయిప్రసాద్, గుత్తుల నాగబాబు, మాజీ సర్పంచ్ కామన కృష్ణమూర్తి, మాజీ సొసైటీ అధ్యక్షులు చిలువూరి సాయిరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు బొంతు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

రాజోలు: స్థానిక మార్కెట్ సెంటర్‌లో వైఎస్సార్ వర్ధంతి పురస్కరించుకుని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ప్రచార విభాగం అధికార ప్రతినిధి తెన్నేటి కిషోర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుంగ శ్రీనివాస్, నాయకులు అడబాల జానకీరామ్, ఉచ్చుల దాసు, గొల్ల చిన్ని తదితరులు పాల్గొన్నారు. అలాగే పొదలాడ, శివకోడు లాకు సెంటర్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూనపరెడ్డి రాంబాబు, సర్పంచ్ నక్కా రామారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు


ఎల్.గన్నవరంలో చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తున్న గన్నవరపు, చెల్లుబోయిన

పి.గన్నవరం: ఎన్నికల హామీలను అమలు చేయకుండా మోసగిస్తున్న చంద్రబాబు నాయుడికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు అన్నారు. ఎల్.గన్నవరంలో మండల శాఖ అధ్యక్షుడు యన్నాబత్తుల ఆనంద్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. వై.కొత్తపల్లిలో గ్రామశాఖ అధ్యక్షుడు కత్తుల పెద్దిరాజు ఆధ్వర్యంలో గన్నవరపు ప్రజలను కలుసుకుని చంద్రబాబు మోసాలను వివరించారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, మందపాటి కిరణ్‌కుమార్, పాముల దేవీప్రకాష్‌లు మాట్లాడుతూ జగన్‌ను మళ్లీ సీఎంను చేయాలని కోరారు. పార్టీ నాయకులు చొల్లంగి చిట్టిబాబు, యన్నపు పెద్ద, పమ్మి అనిల్‌కుమార్, పండె సత్తిబాబు, పెదపూడి సతీష్, నాగాబత్తుల రాజశేఖర్, గుర్రం వీరాస్వామి, చింతా సత్యనారాయణ, పుచ్చకాయల శ్రీను పాల్గొన్నారు.

అభివృద్ధి చేయాల్సిన రోడ్లను గుర్తించాలి


సఖినేటిపల్లి మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

సఖినేటిపల్లి: గ్రామాల్లో ప్రాధాన్యతా క్రమంలో ప్రజలకు అవసరం ఉన్న చోట్ల రోడ్లను గుర్తించే బాధ్యతను ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తీసుకోవాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సూచించారు. మంగళవారం సఖినేటిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వీరా మల్లికార్జునరావు(మల్లిబాబు)అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా మాట్లాడారు. మత్స్యకారులను అభివృద్ధి చేసే దిశగా గ్రామాల్లో ఆ శాఖ సహకారంతో ఫిష్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. శానిటేషన్ విషయంలో పంచాయతీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నియోజకవర్గంలో అన్ని గృహాలకు మంచినీటి ట్యాప్‌లు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని పేర్కొన్నారు. ఎంపీటీసీలకు గత 24 నెలలుగా పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం బకాయిలు విడుదల చేసే విధంగా చూడాలని ఎమ్మెల్యేకు ఎంపీపీ మల్లిబాబు, కో ఆప్షన్ మెంబర్ బళ్ళ నోబుల్ ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. వైస్ ఎంపీపీ కొల్లాబత్తుల నాని మాట్లాడుతూ, గొందిలో అనధికార శ్మశాన వాటికల వల్ల ప్రజలు తగిన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, లో వోల్టేజీ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. పలు సమస్యలను లేవనెత్తి సభ్యులు అధికారులకు ప్రశ్నలు సంధించారు. సమావేశంలో ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జి.పెదకాపు, ఎంపీడీవో కె.సూర్య నారాయణ, తహసీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పోతాబత్తుల భాస్కరరావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చెత్త సమస్యపై వ్యాపారుల ఆందోళన


లక్కవరంలో ఆందోళన చేస్తున్న వ్యాపారులు

మలికిపురం: మండలంలోని లక్కవరంలో మంగళవారం వ్యాపారులు ఆందోళన చేశారు. ప్రతిరోజు ఉదయం సెంటర్లో వ్యాపార సంస్థల వద్ద స్వీపర్లు శుభ్రం చేసేవారని, ప్రస్తుతం చాలా రోజుల నుంచి శుభ్రం చేయకపోవట వలన అధిక వర్షాలకు వ్యర్థాలు కుళ్లి కూడలితో పాటు రోడ్డంతా దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని ఆందోళన చేశారు. పంచాయతీ పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. దీంతో ప్రజలకు అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రుద్రరాజు గోపాలకృష్ణంరాజు ఆరోపించారు. వెంటనే సెంటర్లో ఉన్న చెత్త తొలగించి బ్లీచింగ్ కొట్టించి శుభ్రం చేయించవలసినదిగా పంచాయతీ కార్యదర్శి అబ్బాస్‌ను కోరారు. కార్యక్రమంలో పలచోళ్ళ నారాయణరావు, శృంగారపు సూర్యప్రకాశరావు, మండేలా రామ్మూర్తి, రాయుడు లక్ష్మణ్, పలచోళ్ళ రాంబాబు, పూలకొట్టు రంగా, బోనం ప్రభాకర్, ఊరింకి శ్రీనివాసరావు, బోనం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించాలి


ఉద్యాన పరిశోధన కేంద్రంలో కొబ్బరిచెట్టుకు పూజలు చేస్తున్న కేంద్ర అధిపతి అశోక్

అంబాజీపేట: సంక్షోభంలో ఉన్న కొబ్బరి రైతులు అదనపు ఆదాయం పొందేందుకు కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించాలని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం ఇన్‌చార్జి అధిపతి డాక్టర్ డాక్టర్ పి.అశోక్ రైతులకు సూచించారు. అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రంలో ప్రపంచ కొబ్బరి దినోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. అశోక్ మాట్లాడుతూ ప్రస్తుతం కొబ్బరి ధరలు హెచ్చుతగ్గుల వల్ల రైతులకు ఏమాత్రం లాభసాటి కాదన్నారు. కొబ్బరిలో విలువ ఆధారిత వస్తువులపై దృష్టి సారించాలన్నారు. రైతులు కొబ్బరిలో అంతర పంటలు సాగు చేయడం వల్ల అదనపు ఆదాయాన్ని తీయవచ్చన్నారు. కొబ్బరిలో సస్యరక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అధిక దిగుబడులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. తెల్లదోమ నివారణకు అవసరమయ్యే బదనికలు స్థానిక పరిశోధన కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెల్లదోమ నివారణకు రైతులంతా సామూహిక చర్యలు చేపడితే ఫలితాలు పొందవచ్చన్నారు. పంటల సాగులో కలుపు మొక్కలను ముందుగా గుర్తించడంతో పాటు నవ ధాన్యాలు చల్లి మూడు నెలలకోసారి కలియదున్నినట్లయితే మొక్కలకు అవసరమైన సూక్ష్మపోషకాలు అందుతాయన్నారు. తొలుత కొబ్బరి దినోత్సవం సందర్భంగా కొబ్బరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బి.నీరజ, వి.అనూష, ఎం.సంఘమిత్ర, బి.స్వర్ణలత, రైతులు ముత్యాల జమ్మిలు, ఉప్పుగంటి భాస్కరరావు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా కొబ్బరి కల్పతరువు కావాలి

కొత్తపేట: ప్రతి ఇంటా కొబ్బరి కల్పతరువు కావాలని స్థానిక వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేపీ రాజు అన్నారు. మంగళవారం కొబ్బరి దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొబ్బరి విశిష్టతను, కొబ్బరి ఉత్పత్తుల ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పెరట్లో అవకాశాన్ని బట్టి కొబ్బరి మొక్కలను నాటి పెంచాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.రమాదేవి, అధ్యాపకులు జి.శ్రీనివాసులు, హేమలత, జ్యోతి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకునికి ప్రత్యేక పూజలు


పుష్పాలంకరణలో అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి


వానపల్లిలో భజన కళాకారులను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు తోరాటి నాయుడు తదితరులు

కొత్తపేట: గణపతి నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా స్థానిక పొట్టి శ్రీరాములు వీధి వినాయకస్వామి ఉత్సవ పందిరిలో నిత్య కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా మంగళవారం స్థానిక ప్రముఖులు, ఉత్సవాల ప్రోత్సాహకులు పాలూరి సత్యానందం–వెంకటలక్ష్మి దంపతులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ, ఉత్సవ కమిటీ కన్వీనర్ డాక్టర్ వానపల్లి సుబ్బారావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పండితులు పాలూరి దంపతులతో ఉదయం, సాయంత్రం స్వామికి పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. రాత్రి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

భజన కళాకారులకు సన్మానం

మండలంలోని వానపల్లి బాలగణపతి స్వామివారి నవరాత్ర మహోత్సవాలు, నవ (9 వ) సప్తాహ భజన కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత నెల 27న 28 నుంచి నిరంతరాయంగా భక్తి పాటలతో శ్రవణానందకరంగా సప్తాహం సాగుతుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన కొట్టు గంగన్నకాపు (టేకి), తుని రాజు (తుని), కుమారి, ప్రత్యి తులసి ప్రభ (రామహేంద్రవరం), బాలగణపతి (వానపల్లి), కోనసీమలో వివిధ ప్రాంతాల భజన సమాజాలకు చెందిన కళాకారులు తమ గానామృతం, వివిధ రకాల వాయిద్యాలతో తమ కళా నైపుణ్యతను ప్రదర్శిస్తున్నారు. భక్తుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఆ కళాకారులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

విఘ్నాలు తొలగించు వినాయకా

అంబాజీపేట: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని చవితి వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహిస్తూ విఘ్నాలు తొలగించాలి ఆది దేవా అని ప్రత్యేక పూజలు చేశారు. మాచవరం పోతాయిలంకలో లక్ష్మీ గణపతి ఆలయం వద్ద గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాల వద్ద భారీ అన్నసమారాధనలు చేపట్టారు.

స్వామికి లక్ష గరిక పూజ

అయినవిల్లి: చవితి మహోత్సవాల్లో భాగంగా ప్రసిద్ధి చెందిన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామికి మంగళవారం ఆలయ ప్రధానార్చకుడు మాచరి వినాయకరావు ఆధ్వర్యంలో లక్ష గరిక పూజ జరిపారు. స్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి తెల్లవారు జాము నుంచి సాయంత్రం 8గంటల వరకూ విశేష పూజలు జరిపారు. పంచామృతాభిషేకం, ఏకాదశ, లఘున్యాస పూర్వక అభిషేకాలు, శ్రీలక్ష్మీగణపతి హోమం, లక్ష దూర్వార్చన పూజలు వంటి విశేష పూజలు జరిపారు. స్వామిని వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. చవితి ఉత్సవాల్లో భాగంగా స్వామి మూషిక వాహనంపై మాఢ వీధుల్లో ప్రసన్న గణపతిగా దర్శనమిచ్చారు. ఆలయం వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

రూ.51 వేలకు లడ్డూ వేలం

పి.గన్నవరం: మానేపల్లి హైస్కూల్ సమీపాన రామాలయం రోడ్డులో సిద్ధి వినాయక యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిరిలో గణేష్ లడ్డూకు మంగళవారం వేలం నిర్వహించారు. జి.వెంకట్, బి.శ్రీనివాస్‌లు వేలంలో గణేష్ లడ్డూను రూ.51 వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోళ్ల బ్రదర్స్, జి.రాంబాబు, పిల్లి ప్రసాద్, జి.సాయి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.